**Andhra Jyothi**

# 80 ఐఏఎస్ పోస్టులు ఖాళీ!

- కేంద్ర సర్వీసు నుంచి చిత్ర రామచంద్రన్



హైదరాబాద్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఐఏఎస్‌ల కొరత తీవ్రంగా ఉంది. రాష్ట్రానికి కొత్త పోస్టులు మంజూరు చేసినప్పటికీ అందుకు తగ్గట్టు కేటాయింపులు లేక పోవడంతో పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం 208 ఐఏఎస్ పోస్టులుండగా, 128 మందే పని చేస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 163 ఐఏఎస్ పోస్టులు కేటాయించగా, అవి సరిపోవని మరికొన్ని పోస్టులు మంజూరు చేయాలని ప్రభుత్వం కోరింది. ముఖ్యంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేస్తున్నందున అధికారుల అవసరం ఎక్కువగా ఉందని కేంద్రం దృష్టికి తీసుకువచ్చింది. దీంతో మరో 45 ఐఏఎస్ పోస్టులు మంజూరు చేశారు. అయితే వాటికి వెంటనే అధికారులు అందుబాటులోకి రారు. అలాగే తెలంగాణ కేడర్‌కు చెందిన రాజీవ్‌రంజన్ మిశ్రా, వసుధా మిశ్రా, శేషాద్రి, రజ్వీ, ఎస్.ఎస్.మోహంతి, వినయ్‌కుమార్ వంటి 13 మంది ఐఏఎస్‌లు డిప్యూటేషన్‌పై కేంద్రంలో పని చేస్తున్నారు. దసరా నుంచి కొత్త జిల్లాలు మనుగడలోకి రాబోతున్న నేపథ్యంలో మళ్లీ ఐఏఎస్‌ల కూర్పుపై సర్కారు కసరత్తు చేపట్టింది. కొత్తగా 17 మంది ఐఏఎస్‌లను జిల్లా కలెక్టర్లుగా నియమించాల్సి ఉం టుంది. సాధారణంగా జాయింట్ కలెక్టర్‌గా ఐఏఎస్‌నే నియమిస్తారు. అయితే ఐఏఎస్‌ల కొరత ఉన్న దృష్ట్యా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను(నాన్ కేడర్) జాయింట్ కలెక్టర్లుగా నియమించాలని సర్కారు యోచిస్తోంది. కాగా మూడేళ్లుగా కేంద్రంలో డిప్యూటేషన్‌పై కొనసాగిన సీనియర్ ఐఏఎస్ చిత్రా రామచంద్రన్ తిరిగి రాష్ట్రానికి వచ్చారు. బుధవారం ఆమె రాష్ట్ర సర్వీసులో చేరారు.